


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గుంటూరు
పల్నాడు

బుధవారం 1 అక్టోబర్ 2025 - పేజీలు 8

# ప్రై"వేటు" పై రాజీలేని ప్రజా పోరు



- ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి
- అంబేద్కర్ పాదాల సాక్షిగా ఆత్మాహుతికి సిద్ధం
- వైసీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు టిజేఆర్ సుధాకర్‌బాబు
- పెత్తందారులకు వరం - పేదలకు శాపం
- మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాల్ రెడ్డి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

నేటి నవీన సమాజానికి అత్యంత ఆవశ్యకమైన విద్య, వైద్యం రెండూ ప్రభుత్వ ఆధీనంలో ఉంటేనే ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని శాసనమండలి సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి స్పష్టం చేశారు. అయితే పెత్తందారులకు కొమ్ము కాసే చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రైవేటీకరణ విధానాల ఫలితంగా అవి రెండూ పేదలకు అందని ద్రాక్షలా మారాయని ఆయన ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలతో పాటు అగ్రవర్ణాలకు చెందిన పేదలకు మేలు జరిగే వరకు.. ప్రభుత్వ రంగంలోని వైద్య కళాశాలలను ప్రైవేటు పరం చేయాలనే దుర్మార్గమైన వైఖరిని ప్రభుత్వం విడనాడే వరకు.. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ ఆదేశాల మేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల పక్షాన రాజీ లేని పోరాటం చేస్తూనే ఉంటుందని ఆయన ప్రకటించారు. వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం గుంటూరు జిల్లా అధ్యక్షుడు గెద్దేటి సురేంద్ర ఆధ్వర్యంలో మంగళవారం గుంటూరులో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా తొలుత లాడ్జి సెంటర్‌లోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద వైసీపీ నేతలు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ఎస్సీలు బైఠాయించి నిరసన గళం విప్పారు. కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలతో హోరెత్తించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం నుంచి దళిత ఉద్యమ నిర్మాత బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహం వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్రంలోని పేద కుటుంబాల నుంచి కూడా గొప్ప వైద్యులను తయారు చేయాలని.. పేద ప్రజలందరికీ మెరుగైన వైద్యాన్ని ఉచితంగా అందజేయాలని.. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ సంకల్పించినట్లు వెల్లడించారు. ఆ సంకల్ప సిద్ధిలో భాగంగా ఆయన తన హయాంలో పెద్ద సంఖ్యలో వైద్యులను తయారు చేసి తద్వారా ప్రజారోగ్యాన్ని పరిరక్షించాలని 8,500 కోట్ల రూపాయల వ్యయంతో రాష్ట్రంలో కొత్తగా 17 మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేసిన సంగతి అందరికీ తెలిసిందేనని వ్యాఖ్యానించారు. అయితే ఇది సహించలేని చంద్రబాబు వాటిని ప్రైవేటు పరం చేయడం వలన వైద్య కళాశాలలు పూర్తిగా కార్పొరేట్ శక్తుల పరమై రాష్ట్రంలో పేద మెరిట్ విద్యార్థులకు ఎంబీబీఎస్ విద్య కలగానే మిగిలిపోతుందని తెలిపారు. అంతే కాక ప్రభుత్వ కళాశాలల ఏర్పాటు ద్వారా కొన్ని వందల పడకలతో కూడిన ప్రభుత్వ మిగతా 3వ పేజీలో



## అర్జీదారుల వద్దకే కలెక్టర్




**నరసరావుపేట మేజర్ న్యూస్:** స్థానిక కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వ్యక్తిగత సమస్యలతో వచ్చిన దివ్యాంగుల అర్జీలను నేరుగా వారి వద్దకే వెళ్లి స్వీకరించిన జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## ఫేక్ అకౌంట్‌లు నమ్మవద్దు : కలెక్టర్



**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు జిల్లా కలెక్టర్ పేరుతో అధికారికంగా వినియోగంలో ఉన్న ఏకైక ఫేస్ బుక్ పేజీ గుంటూరు జిల్లా కలెక్టర్‌ది మాత్రమే. ఇది తప్ప మరే ఇతర ఫేస్ బుక్ అకౌంట్‌లు కలెక్టర్ కు సంబంధించినవి కావు. ప్రస్తుతం DC (District Collector Guntur) అనే పేరుతో నకిలీ ఫేస్ బుక్ అకౌంట్ గుర్తించబడింది, జిల్లా ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి నకిలీ అకౌంట్లను నమ్మి మోసపోవద్దని, అనుసరించవద్దని విజ్ఞప్తి చేశారు.




## అవార్డులు పంపిణీ చేసిన జీవీ



**వినుకొండ మేజర్ న్యూస్:** పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సెంటర్లో జీవనజ్యోతి స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షులుమంద వెంకట్రావు ఆధ్వర్యంలో పద్మభూషణ్ కవి కోకిల నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా 130వ జయంతి సభను ఘనంగా నిర్వహించడం జరిగినది . సభకు ముఖ్య అతిథులుగా వినుకొండ శాసనసభ్యు లు , ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు , మాజీ ఎమ్మెల్యేగుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ మక్కిన మల్లికార్జున్ రావు లు పాల్గొన్నారు.వివిధ రంగాల్లో సేవలు గుర్తింపు పురస్కారాలు అందజేయడం జరిగింది అదేవిధంగా వైద్య రంగంలో చేసిన సేవలకు గుర్తింపుగా వారిచేతుల మీదగా "జాషువా ప్రతిభా పురస్కారం" ఆంధ్రప్రదేశ్ వైద్య మిత్ర దళిత గిరిజన కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమైక్య రాష్ట్ర మిగతా 3వ పేజీలో

# సీఎం సహాయ నిధి పేదలకు వరం



**పెదకాకాని మేజర్ న్యూస్ :** పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పెదకాకాని చేబ్రోలు మండలాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన రూ. 26 లక్షల విలువైన చెక్కులు సుమారు 35 మంది లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది పెదకాకాని లూథర్ గిరి కాలనీకి చెందిన కంచర్ల రాములుకు 1లక్ష రూపాయల చెక్కును ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చులు, ప్రమాదాలు, అత్యవసర అవసరాల కోసం ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలు లబ్ధి చేకూరుతుందని పేదలకు అండగా ప్రగతికి సీఎం సహాయనిధి ఒక వరం లాంటిదిని ముఖ్యమంత్రి కి పేదల పట్ల ఉన్న కరుణను ప్రతిబింబించే ఈ నిధి ద్వారా అనేక కుటుంబాలు ఉపశమనం పొందుతున్నాయి. అవసరంలో ఉన్న ప్రతి అర్హత కుటుంబానికి సహాయం అందేలా కృషి చేస్తాను అని ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ తెలిపారు. లబ్ధిదారులు ముఖ్యమంత్రి , ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు కొర్రపాటి సురేష్, పొన్నూరు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి ఆత్మకూరి వెంకటేశ్వర్లు, టిడిపి బూత్ కన్వీనర్ కోలాటపు మాణిక్యరావు , మండల అధ్యక్షులు వలివేటి మురళీ కృష్ణ, వెంకటేశ్వర్లు, తాళ్ళ శ్రీనివాసరావు, కూచిపూడి రాజేష్ పలువురు నేతలు పాల్గొన్నారు.

# కొండమోడు-పేరేచర్ల రహదారి నిర్మాణ పనుల్లో వేగం పెంచండి

**– జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా**



**పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** జిల్లాలో కొండమోడు – పేరేచర్ల మధ్య నిర్మిస్తున్న జాతీయ రహదారి 167 AG పనులను వేగవంతం చేయాలని కాంట్రాక్టర్లను జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్ లోని ఎస్సార్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో జాతీయ రహదారులు 167 AG, 167A నిర్మాణ పనులపై సమీక్ష నిర్వహించారు. ముందుగా రద్దీ ఎక్కువగా ఉండే సత్తెనపల్లి రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించి పూర్తి చేయాలన్నారు. డిసెంబరు నాటికి రూ. 55 కోట్ల పనుల లక్ష్యానికి మించి పనులు చేయాలన్నారు. రహదారి నిర్మాణ పనుల్లో స్థానికులకు ఉపాధి దక్కేలా చూడాలన్నారు. నకరికల్లు–ఓడరేవు జాతీయ రహదారి 167A నిర్మాణ కోసం భూసేకరణకు రైతులతో చర్చించి ధరలు నిర్ధారించాలన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ గనోరే, డీఆర్వో మురళి, జాతీయ రహదారుల ఎక్జిక్యూటివ్ ఇంజినీర్ సంజీవ రాయుడు తదితరులు పాల్గొన్నారు.




# మత్స్య శాఖ ఆధ్వర్యంలో జి.ఎస్.టి పై అవగాహన



**గుంటూరు, మేజర్ న్యూస్ :** సూపర్ జీఎస్టి – సూపర్ సేవింగ్స్ పై మత్స్య శాఖ ఆధ్వర్యంలో మత్స్య రంగంలో ఉన్నవారికి మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అధికారి పి.ఎన్. కిరణ్ కుమార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. జిల్లా మత్స్య శాఖ అధికారి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జిఎస్టిని నాలుగు స్లాబ్ ల నుండి రెండు స్లాబులకు తగ్గించడం జరిగిందన్నారు. దీనితో సామాన్య ప్రజలకి ఊరట లభించిందని, వ్యవసాయ రంగానికి ప్రోత్సాహం అందిందన్నారు. వ్యవసాయ రంగంపై ఆధారపడి ఉన్న పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమం కోసం "రైతుకి చేయూత దేశ ప్రగతికి బాట" గా నిలుస్తుందని చెప్పారు. జీఎస్టీ తగ్గుదలతో మత్స్య రంగానికి గొప్ప ఊరట లభించిందని అన్నారు. 12, 18 శాతం ఉన్న జీఎస్టీ 5 శాతంకు తగ్గిందని, తద్వారా పెట్టుబడి వ్యయం తగ్గుతుందని పేర్కొన్నారు. పెట్టుబడి వ్యయం తగ్గుదలతో ప్రపంచ విపణిలో తమ ఉత్పత్తులు పోటీ పడే అవకాశాలు పెరుగుతాయని, విలువ ఆధారిత ఉత్పాదకాలు చేపట్టవచ్చని అన్నారు. ఆక్వా రంగంలో సుస్థిరత సాధించుటకు మంచి అవకాశం ఉందని తెలిపారు. శుద్ధి చేసిన, ప్రిజర్వ్ చేసిన ఉత్పాదకాలకు కూడా జిఎస్టి తగ్గుదల వర్తిస్తుందన్నారు. రైతు ఆదాయం పెరుగుటకు దోహదం చేస్తుందని అన్నారు. సముద్ర ఉత్పాదకాలకు మరింత భూతం ఇస్తుందని ( బ్లూ ఎకనామిక్ గ్రోత్) చెప్పారు. కార్యక్రమంలో మత్స్యశాఖ అధికారులు, మత్స్య రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధి మా ప్రధాన ఏజెండా

**– పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం నూతన కమిటీ వెల్లడి**








**పెదకాకాని మేజర్ న్యూస్ :** ఎంతోమంది జీవితాల్లో వెలుగులు నింపి ఎందరికో ఉపాధినిచ్చి ఎన్నో కార్యక్రమాలకు ఆశ్రయమిచ్చి ఎందరినో క్రీడారత్నాలుగా తీర్చిదిద్ది మన నంబూరు గ్రామానికి తలమానికంగా నిలిచిన శ్రీ ప్రోలయ వేమన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధి తమ ప్రధాన ఏజెండా అని శ్రీ ప్రోలయ వేమన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నంబూరు పూర్వ విద్యార్థుల నూతన సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ నంబూరు నాగేశ్వరరావు పేర్కొన్నారు మంగళవారం పూర్వ విద్యార్థుల సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నంబూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థుల గ్రామ పెద్దలు ప్రజాప్రతినిధులు గ్రామస్తుల విద్యాదాతల సహకారంతో పాఠశాల ఏర్పడి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్లాటినం జూబ్లీ వేడుకలు నిర్విఘ్నంగా ప్రశాంతంగా ఆహ్లాదకర వాతావరణంలో అందరికీ ఆనందం కలిగించే విధంగా జరిపించుకోవడం జరిగిందని సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు ప్లాటినం జూబ్లీ నిర్వహించుటకు అందర్నీ సమయత్వం చేసి మొదటి సమావేశం హైస్కూల్లో ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సమావేశంలో ప్లాటినం జూబ్లీ ఉత్సవాల నిర్వహణకు ఒక కమిటీ వేయాలని జాయింట్ అకౌంట్ ఓపెన్ చేసి విరాళాలు సేకరించి ప్లాటినం జూబ్లీ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని నిర్ణయించుకొని ఈ కమిటీకి అధ్యక్షులుగా ఈమని ప్రతాపరెడ్డి గౌరవాధ్యక్షులుగా వాసా మాణిక్యాలరావు ఉపాధ్యక్షులుగా మధిర శేషయ్య ఆరుదుల శంకర్రావు ప్రధాన కార్యదర్శి నంబూరు నాగేశ్వరరావు కార్యదర్శిగా సయ్యద్ ఖాజామొహిద్దీన్ ఉయ్యూరు బ్రహ్మారెడ్డి కోశాధికారిగా కుర్ర మురళీమోహన్ కృష్ణ కార్యవర్గ సభ్యులుగా భీమవరపు రవిచంద్ర రెడ్డి కొండూరు సామ్యూలు భీమవరపు వేమారెడ్డి అన్నపురెడ్డి బ్రహ్మారెడ్డి వనమా రాజమున్నర్ దొంతి రెడ్డి భూపాల్ రెడ్డి సలహా కమిటీ సభ్యులుగా నారా కృష్ణ ప్రసాద్ గాడికో సర్వారెడ్డి మందాల వీరారెడ్డి సయ్యద్ సుభాని నంబూరు కిషోర్ ఉయ్యూరు శ్రీనివాసరెడ్డి లను తీసుకోవడం జరిగిందని అనంతరం ప్లాటినం జూబ్లీ వేడుకల నిమిత్తం అనుబంధ కమిటీలను కూడా నియమించుకోవడం జరిగిందని తెలిపారు పూర్వ విద్యార్థుల కమిటీలో నిర్ణయించిన విధంగా చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ నందు జాయింట్ అకౌంట్ ఏర్పాటు చేయడం జరిగిందని అధ్యక్షులు ప్రతాపరెడ్డి కోశాధికారి మురళీకృష్ణ పేర్ల మీద జాయింట్ అకౌంట్ ఓపెన్ చేసి విరాళాలు సేకరించడం జరిగిందని అన్ని విరాళాలు బ్యాంకు ఖాతా ద్వారానే నడిపించడం జరిగిందని లావాదేవీలన్నీ పారదర్శకంగా నిర్వహించామని తెలిపారు పూర్వ విద్యార్థుల సమావేశాలు నిర్వహించుటకు ప్లాటినం జూబ్లీ నిర్వహణకు వాట్సఅప్ గ్రూపులు ఏర్పాటు చేసి పూర్వ విద్యార్థులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించడం జరిగిందని తెలిపారు ప్లాటినం జూబ్లీ వేడుకల నిర్వహణ పాఠశాల అభివృద్ధి నిమిత్తం పాఠశాల పూర్వ విద్యార్థులు మంచి మనసుతో 43 లక్షల విరాళాలు అందించారని మొత్తం 44 లక్షలు పూర్వ విద్యార్థుల కమిటీ బ్యాంక్ అకౌంట్ జమ చేయడం జరిగిందని వేడుకలకు ఖర్చు 32 లక్షలు పోగా మిగిలిన 11 లక్షలు పాఠశాల మౌలిక వసతుల నిర్మాణానికి వినియోగించాలని నిర్ణయించడం జరిగిందని తెలిపారు శ్రీ ప్రోలయ్య వేమన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను భవిష్యత్ తరాలకు విద్యానిలయంగా మార్చాలని సదుద్దేశంతో పూర్వ విద్యార్థుల సంఘం 2022 జనవరి 1న రిజిస్టర్ చేయించామని తెలిపారు అప్పటినుండి పూర్వ విద్యార్థుల సంఘం ప్లాటినం జూబ్లీ ఖర్చులు మరియు పూర్వ విద్యార్థుల కమిటీ జమా ఖర్చుల లెక్కలు ప్రతి సంవత్సరం ఆడిట్ చేయించి వాట్సాప్ గ్రూప్స్ ద్వారా పూర్వ విద్యార్థులకు తెలియజేస్తున్నామని బ్యాంక్ స్టేట్మెంట్ ఆడిట్ లెక్చర్ ఆడిట్ రిపోర్ట్ అన్ని ఎప్పటికప్పుడు వాట్సాప్ ద్వారా తెలియజేస్తున్నామని తెలిపారు సావనీర్ నందు జూబ్లీ ప్లాటినం భవనం పైన శిలాఫలకాలలో కూడా జమా ఖర్చులు ప్రచురించినట్లు తెలిపారు సంఘం ఆధ్వర్యంలో పాఠశాల ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలు మరియు ఇతర పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయడం జరిగిందని తెలిపారు కొంతమంది దాతల సహకారంతో పాఠశాలలో పదవ తరగతిలో ప్రథమ స్థానం పొందిన విద్యార్థులకు నగదు బహుమతులు ఇస్తున్నట్లు తెలిపారు సంఘం ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో కొబ్బరి మొక్కలు పండ్ల మొక్కలు క్రోటాన్ మొక్కలు కూడా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు సభా వేదిక ముందు పాఠశాలలో కాంక్రీట్ ఫ్లోరింగ్ కూడా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు పాఠశాల ఆవరణలో భవన నిర్మాణానికి అవరోధంగా ఉన్న హై టెన్షన్ విద్యుత్ లైన్ ను పక్కకు జరిపించడం కూడా జరిగిందని తెలిపారు పాఠశాల ఆభరణలో ఉన్న గొట్టపు భావికి సబ్ మెర్సిబుల్ సెట్ ఏర్పాటు చేయడం కూడా జరిగిందని దీనివల్ల విద్యార్థులకు నిరంతరాయంగా రన్నింగ్ వాటర్ సరఫరా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు స్కోప్ ఫౌండేషన్ వారి సహకారంతో విద్యార్థులకు ప్రేరణ తరగతుల నిర్వహణలో భాగంగా మెడిటేషన్ క్లాసులు ఎయిడ్స్ ప్రకృతి వ్యవసాయంపై అవగాహన తరగతులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థుల సహకారంతో ఇంటర్మీడియట్ విద్యార్థులకు విద్యా వాలంటీర్లను నియమించడం జరిగిందని తెలిపారు పాఠశాలకు అవసరం నిమిత్తం ప్రధాన ఉపాధ్యాయులు ఉపాధ్యాయుల కోరిక మేరకు ప్లాటినం జూబ్లీ జ్ఞాపికగా ప్లాటినం జూబ్లీ భవన నిర్మాణం 50 లక్షల రూపాయలతో పూర్తి చేయడం జరిగిందని తెలిపారు పాఠశాలకు అవసరమైన మధ్యాహ్న భోజనం ప్లేట్లను కూడా పూర్వ విద్యార్థుల ఆర్థిక సహకారంతో అందించడం జరిగిందని తెలిపారు ఇవే కాక భవిష్యత్తులో కూడా పాఠశాల అభివృద్ధికి సంఘం కృషి చేస్తుందని తెలిపారు సెప్టెంబర్ 26వ తేదీన పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం నూతన కమిటీ ఎన్నిక జరిగిందని ఈ ఎన్నికలకు సంఘంలోని 450 మంది శాశ్వత సభ్యులకు గాను సుమారు 300 మంది సభ్యులు హాజరయ్యారని అందరి ఆమోదంతో బైలా ప్రకారం కోరంగా ఏర్పడి నూతన కమిటీని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని తెలిపారు ఈ కమిటీకి గౌరవ అధ్యక్షులుగా గాదే పిచ్చిరెడ్డి తాతయ్య ఉపాధ్యక్షులుగా మధిర శేషయ్య కొండ వాణి ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ నంబూరి నాగేశ్వరరావు జాయింట్ సెక్రటరీగా సయ్యద్ ఖాజాముద్దీన్ వల్లభాపురం రాజ్ కుమార్ ట్రెజరర్ గా ఆరుదుల శంకర్రావు లతోపాటు మరి కొంతమంది ఎగ్జిక్యూటివ్ నెంబర్లు తదితరులు ఉన్నారని తెలిపారు ఇటీవల కొంతమంది పనిగట్టుకొని స్వార్థ బుద్ధితో నూతన కమిటీపై అసత్యాలు ప్రచారం చేస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదని తెలిపారు ఎలాంటి ఆధారాలు లేకుండా పూర్వ విద్యార్థుల కమిటీపై ఎవరైనా దుష్ప్రచారాలు కొనసాగిస్తే వారిపై చట్టపరమైన న్యాయపరమైన చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నామని సంఘం జమా ఖర్చులు గాని అభివృద్ధి పనులు పనుల పైన కానీ ఎలాంటి చర్చలకైనా తాము సిద్ధంగా ఉన్నామని ఆయన ప్రకటించారు పాఠశాల పూర్వ విద్యార్థుల నూతన కమిటీ రాజకీయాలకు వర్గాలకు మతాలకు అతీతంగా అందర్నీ కలుపుకొని ఏర్పాటు అవ్వడం జరిగిందని ఎవరైనా ఈ కమిటీపై మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా కమిటీ సభ్యులను అవమానిస్తే వారిపై పరువు నష్టం దావా కూడా వేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు

# ఆర్ఈఐ మినిస్ట్రీస్ సేవాకార్యక్రమాలు అభినందనీయం

**తెనాలి, మేజర్ న్యూస్ :**

ఇంటర్నేషనల్ బిషప్ గడ్డం సాధు థామస్ జూనియర్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని ఎమ్మెల్సీ, తెనాలి టిడిపి ఇంచార్జీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం ఆర్. ఈ.ఐ మినిస్ట్రీస్, పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ తెనాలి ఉపాధ్యక్షులు బిషప్ గడ్డం సాధు థామస్ జూనియర్, తేజ దంపతుల కుమార్తె గడ్డం హార్లీ విక్టోరియా జన్మదిన వేడుకలు గడ్డం థామస్ ప్రాంగణంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ఐటీడీపీ ప్రధాన కార్యదర్శి మల్లవరపు విజయ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ ఆలపాటి రాజా మాట్లాడుతూ ఆర్ఈఐ మినిస్ట్రీ ద్వారా జూనియర్ థామస్ పలువురు పాస్టర్లకు బ్యాగులు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. గతంలో కూడా ఎంతో మంది పేదలకు, పాస్టర్లకు పలు విధాలుగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. మంగళవారం తన కుమార్తె జన్మదినాన్ని పురస్కరించుకుని దైవ సేవకులకు సహాయం చేశారని భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహించుటకు భగవంతుడు శక్తినివ్వాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ ఖుద్దూస్, మున్సిపల్ కౌన్సిల్ ప్రతిపక్ష నేత పసుపులేటి త్రిమూర్తి, పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆర్గనైజింగ్



సెక్రటరీ, రాష్ట్ర ఐటీడీపీ ప్రధాన కార్యదర్శి మల్లవరపు విజయ్, హార్వెస్ట్ ఇండియా మేనేజర్, సేవారత్న సుద్దపల్లి నాగరాజ, కౌన్సిలర్ దేసు యుగంధర్, టీడీపీ నాయకులు రావి తేజ, కోళ్లపూడి రాజు, జాషువా తదితరులు పాల్గొన్నారు.

# స్వీయ పరిశీలన, స్వీయ అభివృద్ధికి ప్రతీక!

## కైకలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ - నేటితో ముగియనున్న 62వ నేషనల్ చెస్ చాంపియన్‌షిప్ పోటీలు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

చదరంగం అనేది స్వీయపరిశీలన, స్వీయ అభివృద్ధికి ప్రతీకగా నిలుస్తుందని కైకలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ అన్నారు. ఆలిండియా చెస్ ఫెడరేషన్ విభాగంలోని ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సహకారంతో గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో "62వ నేషనల్ చెస్ చాంపియన్‌షిప్ పోటీలు" ఘనంగా కొనసాగు తున్నాయి. పదో రోజు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కైకలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ ముందుగా ఒక ఎత్తు వేసి ఆటను ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కైకలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ చదరంగం ఆడటం వల్ల మన మెదడును పదును పెట్టుకోవడంతో పాటు సమస్య పరిష్కారంలో తక్షణ నిర్ణయాలు తీసుకోవడం, ముందుగానే ప్రత్యర్థి ఆలోచనలను అంచనా వేయడం, అనుకోని పరిస్థితుల్లో ప్రశాంతంగా ఆలోచించడం వంటి గుణాలు మనలో పెరుగుతాయన్నారు. ఈ ఆట మనకు 'ఒక కదలికకు పది ఫలితాలు' అనే దృక్పథాన్ని నేర్పుతుందన్నారు. మనకు మనమే సవాలు విసరుకోవడం, ప్రతిదాన్ని కొత్త కోణంలో చూడటం, ఎప్పటికప్పుడు మెరుగవ్వడం....ఈ ఆటలో నిజమైన విజయానికి మార్గమన్నారు. అందుకే చదరంగాన్ని బ్రెయిన్ గేమ్ అని కూడా అంటారని పేర్కొన్నారు. చదరంగం ఆటకు ప్రత్యేకత ఏమిటంటే, ఎవరితోనూ పోల్చుకునే అవసరం లేదు. ప్రతి ఆటగాడు తనకంటూ ప్రత్యేకమైన శైలి, తనదైన ఆలోచన విధానం కలిగి ఉంటాడని తెలియజేసారు. "ఎవరితో పోల్చుకోవాల్సిన అవసరం లేదు, కానీ మనలోని ప్రతిభను పదును పెట్టుకోవాలి" ఇదే చదరంగం ఇచ్చే అసలు సందేశమన్నారు. ఈ ఆటలో నిజమైన విజయమంటే ప్రత్యర్థిని ఓడించడం మాత్రమే కాదని, మనలోని ఆలోచనా శక్తిని పెంచుకోవడమేనని అభిప్రాయపడ్డారు. చదరంగ బోర్డు ఒక ఆలోచనల రంగస్థలం, ప్రతి కదలిక ఒక సవాలు, ప్రతి నడక ఒక పాఠమన్నారు. చదరంగం ఆడినవారు ఏ రంగంలోనైనా స్పష్టమైన నిర్ణయాలు తీసుకోవడంలో, ప్రతికూలతలను ఎదుర్కొనే ధైర్యంలో, కొత్త మార్గాలు అన్వేషించే తత్వంలో ముందుంటారని పేర్కొన్నారు. ఇలాంటి విలువైన ఆటను చిన్నారుల నుంచి పెద్దల వరకు అందరూ నేర్చుకోవాలన్నారు. మన మెదడును పదును పెట్టే చదరంగం మన రోజువారీ జీవితంలో కొత్త వెలుగులు నింపగలదని ఆశాభావం వ్యక్తం చేశారు.

**ప్రతి కదలికలో అప్రమత్తత అవసరం : ఏపీ నుంచి**



**మొట్టమొదటి ఇంటర్నేషనల్ మాస్టర్ లంకా రవి**

చదరంగం అనేది ఒక మేధో క్రీడ మాత్రమే కాకుండా, అనేక గుణాలను, అనేక నైపుణ్యాలను నేర్పే వేదికని ఏపీ నుంచి మొట్టమొదటి ఇంటర్నేషనల్ మాస్టర్ లంకా రవి అన్నారు. ఇందులో అన్ని విషయాలపై దృష్టి కేంద్రీకరించడం, ఏకాగ్రతను పెంచుకోవడం అత్యంత అవసరమన్నారు. ఒక్క తప్పిదం చేసినా ఆట ఫలితంపై ప్రభావం చూపుతుంది కాబట్టి.. ఆటగాడు ప్రతి కదలికలో అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. చదరంగం ఆడటం వలన వ్యూహాత్మక ఆలోచన, సహనం, శీఘ్ర నిర్ణయ సామర్థ్యం, సమస్యల పరిష్కార నైపుణ్యం వంటి లక్షణాలు ఆటగాడిలో సహజంగానే పెరుగుతాయన్నారు. ఈసారి జరుగుతున్న టోర్నమెంట్‌లో ఆటగాళ్లకు ఒక గొప్ప అవకాశమని, టాప్ సీడ్స్‌తో ఆడే అవకాశం వారికి దక్కడం చాలా గొప్ప విషయంగా చెప్పాలన్నారు. వారిని ఎదుర్కోవడం అంటే కేవలం ఆట ఆడటం మాత్రమే కాదు, వారి వ్యూహాలను నేర్చుకోవడం, అనుభవాన్ని సంపాదించడం, తమ ఆలోచనలకు కొత్త కోణాలు తెచ్చుకోవడమని అభిప్రాయపడ్డారు. టాప్ సీడ్స్‌ను ఎదుర్కొనే ఈ అవకాశం ఆటగాళ్ల కెరీర్‌లో ఒక మలుపుగా మారుతుందన్నారు. వారితో పోటీ పడటం ద్వారా, ఆటగాళ్లు తమ ప్రతిభను పరీక్షించుకోవచ్చు. అదే సమయంలో, "వారినుంచి నేర్చుకోవడం కూడా ఒక గెలుపు" అనే అనుభవాన్ని పొందవచ్చునని తెలియజేసారు. చదరంగం ఒక ఆట మాత్రమే కాదు, అది ఒక జీవన పాఠమని, ఏ ఆటగాడికైనా ఇలాంటి వేదికలు మహా అవకాశాలు, ఎందుకంటే ఇవే భవిష్యత్తులో మిమ్మల్ని ఉన్నత స్థాయిలకు తీసుకెళ్లే మెట్లు అని వెల్లడించారు. క్రీడాకారులకు ఎల్లప్పుడు "ఇంకా నేర్చుకోవాలి" అనే తపన ఉండాలన్నారు. ప్రతి గేమ్ ఒక కొత్త అనుభవం, ప్రతి తప్పు ఒక కొత్త పాఠమని, క్రీడాకారులు ఎప్పుడూ సంతృప్తి చెందకుండా, మరింత నేర్చుకోవాలనే ప్రయత్నం చేయాలన్నారు. అనంతరం ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. 62వ నేషనల్ చెస్ చాంపియన్‌షిప్ పోటీలలో పాల్గొంటున్న వివిధ రాష్ట్రాలు, ఇతర బోర్డులకు చెందిన క్రీడాకారులతో ఫోటోలు దిగారు. కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, అధిపతులు పాల్గొన్నారు.

**62వ జాతీయ చెస్ చాంపియన్‌షిప్ – రౌండ్ 9 ఫలితాలు**




గుంటూరులోని విజ్ఞాన్ యూనివర్సిటీ వేదికగా ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న 62వ జాతీయ చెస్ చాంపియన్‌షిప్ తొమ్మిదో రౌండ్‌లో సంచలనాలు చోటుచేసుకున్నాయి. ముగ్గురు గ్రాండ్‌మాస్టర్లు, మాజీ జాతీయ చాంపియన్లు అంతా ఇంటర్నేషనల్ మాస్టర్ల చేతిలో ఓటమిపాలయ్యారు.

పీఎస్‌పీబీకి చెందిన జీఎం సశికిరణ్ కృష్ణన్ గెలుపు అవకాశాన్ని కోల్పోయినా 7.5 పాయింట్లతో టాప్‌లో కొనసాగుతున్నాడు. తమిళనాడుకు చెందిన జీఎం ఇనియన్ పి.ఏ., కేరళకు చెందిన ఐఎం గౌతమ్ కృష్ణ హెచ్. లు కూడా అతనితో సమంగా లీడ్‌లో చేరారు. ఇంకా రెండు రౌండ్లు మిగిలి ఉండటంతో టైటిల్ పోరు రసవత్తరంగా, ఉత్కంఠభరితంగా మారింది.

పీఎస్‌పీబీకి చెందిన టాప్ జీఎంలు సూర్యశేఖర్ గాంగూలీ, అభిజీత్ గుప్తా, ఎస్.పీ. సేతురామన్ వరుసగా గోవా ఐఎం రిత్విజ్ పరాబ్, కేరళ ఐఎం గౌతమ్ కృష్ణ, తమిళనాడు ఐఎం మనిష్ ఆంటో క్రిస్టియానో చేతిలో ఓడిపోయారు.

గియోకో పియానో గేమ్‌లో రిత్విజ్ పరాబ్, ఆరు సార్లు జాతీయ విజేత అయిన గాంగూలీపై అద్భుత విజయం సాధించాడు. రెండు పావులు కోల్పోయిన గాంగూలీ, చివరికి రిత్విజ్ క్వీన్ సాక్రిఫైస్ తో రెండో ర్యాంక్‌లో రెండు రూక్‌ల దాడి ఎదుర్కొని, 47 మూవ్‌లలో ఓడిపోయాడు.

క్వీన్స్ ఇండియన్ డిఫెన్స్ – కాస్పరోవ్ వెరీయేషన్ లో గౌతమ్ కృష్ణ, అభిజీత్ గుప్తాను ఎండ్‌గేమ్‌లో ఓడించాడు. ఒక చిన్న తప్పిదంతో అదనపు పావు సంపాదించిన గౌతమ్, కింగ్‌ను ప్రత్యర్థి క్యాంప్‌లోకి నడిపి, చివరికి అభిజీత్ క్వీన్ వదులుకోవాల్సి వచ్చింది. టాప్ బోర్డులో జీఎం సశికిరణ్ ½–½ ఐఎం ఎలెక్ట్ అయుష్ శర్మ పోరు డ్రాగా ముగిసింది. చెక్‌మేట్ చేసే అవకాశం ఉన్నా సశి చేసిన చిన్న తప్పుతో స్థితి మారిపోయి డ్రాకు ఒప్పుకోవాల్సి వచ్చింది. తమిళనాడు ఐఎం మనిష్ ఆంటో క్రిస్టియానో, పీఎస్‌పీబీ జీఎం సేతురామన్ ఆశలను పగలగొట్టాడు. వరుస తప్పిదాలతో సేతు తన పీస్‌లు కోల్పోగా, మనిష్ మూడు పీస్‌ల ఆధిక్యంతో ఘన విజయం సాధించాడు. సిసిలియన్ డిఫెన్స్‌లోన నైడార్ఫ్ వెరీయేషన్ లో రైల్వేస్ ఐఎం ఉత్సబ్ చటర్జీ ½–½ తెలంగాణ ఐఎం ఎలెక్ట్ విగ్నేశ్ అద్వైత్ వేముల మధ్య ఉత్కంఠభరిత పోరు సాగి, చివరికి విగ్నేశ్ గెలిచాడు.

# సమరశీల భావాలతో మెలిగే స్నేహశీలి లేళ్ల అప్పిరెడ్డి

## గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బందా రవీంద్రనాథ్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య న్యూరో**

గుంటూరు జిల్లా రాజకీయాల గురించి ఎప్పుడు, ఎక్కడ ప్రస్తావన వచ్చినా ప్రముఖంగా వినిపించే పేరు లేళ్ళ అప్పిరెడ్డి అని గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బందా రవీంద్రనాథ్ వెల్లడించారు. వైయస్సార్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య నేతృత్వంలో శాసనమండలి సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి జన్మదిన వారోత్సవాలు గుంటూరులో ఘనంగా మొదలయ్యాయి. ఈ సందర్భంగా విద్యార్థి విభాగం జిల్లా సంయుక్త కార్యదర్శి దర్శనపు కిరణ్



ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక గుండారావు పేటలో పేద మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బందా రవీంద్రనాథ్ మాట్లాడుతూ, రాజకీయంగా లేళ్ళ అప్పిరెడ్డి ఆలోచనలు ఎప్పుడూ ఎంతో ఉన్నతంగా ఉంటాయని తెలిపారు. సమరశీల భావాలతో మెలిగే స్నేహశీలిగా ఆయనను అభివర్ణించారు. విశాల దృక్పథంతో.. విలక్షణ శైలితో.. రాష్ట్ర రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన లేళ్ళ అప్పిరెడ్డి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలన్న ఆకాంక్షను బందా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో విద్యార్థి విభాగం నేతలు విఠల్, వినోద్, గంటి, రవి, జగదీష్, బాజి, కరీం, రాజేష్, అజయ్, సాజిద్, వినోద్, రూబి, ఫజల్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎన్.టి.ఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

**గుంటూరు, మేజర్ న్యూస్:** జిల్లాలో ఎన్.టి.ఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం బుధవారం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా తెలిపారు. జిల్లాలో మొత్తం 2,56,904 మంది పింఛనుదారులకు రూ. 111.34 కోట్లు పంపిణీ జరుగుతుందని చెప్పారు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారులు, మెప్మా, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, గ్రామ వార్డు సచివాలయ అధికారులను ఆదేశించారు. మొత్తం పింఛన్లలో వృద్ధాప్యపు పింఛన్లు 1,18,174., వితంతువులు 70,112., చేనేతకారులు 3,862, గీతకార్మికులు 443, మత్స్యకారులు 570., ఒంటరి మహిళలు 11,330., చర్మకారులు 876, హిజ్రాలు 67, హెచ్.ఐ.వి. బాధితులు 2,614, కళాకారులు 77., డప్పు కళాకారులు 854, దివ్యాంగులు 24,835, వైద్య సంబంధిత పింఛనుదారులు 1667, సైనిక సంక్షేమం 28, అభయహస్తం 3,994, అమరావతి భూముల సంబంధిత 17,401 పింఛన్లు పంపిణీ జరుగుతుందన్నారు. బుధవారం ఉదయం నుండి పంపిణీ జరుగుతుందని, సిబ్బంది సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు.

## ప్రై"వేటు"పై రాజీలేని ప్రజా పోరు

(మొదటి పేజీ తరువాయి)

ఆసుపత్రులు వెలిసే అవకాశాన్ని కూడా కోల్పోయినట్లేనని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దీన్ని ఎంత మాత్రం సహించబోమని, ప్రభుత్వం తన నిర్ణయాన్ని ఉపసంహరించుకునేంత వరకు ఉద్యమిస్తూనే ఉంటామని లేళ్ళ అప్పిరెడ్డి స్పష్టం చేశారు. వైసీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు టిజేఆర్ సుధాకర్‌బాబు మాట్లాడుతూ, రాజ్యాంగ విలువలు రక్షించాల్సిన కూటమి ప్రభుత్వం నిస్సిగ్గుగా వాటిని భక్షిస్తోందని భగ్గుమన్నారు. మానవ హక్కులు హరిస్తూ.. రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తోందని మండిపడ్డారు. ఫలితంగా వైయస్ జగన్ హయాంలో సంక్షేమాన్ని చవిచూసిన ఎస్సీలు నేటి చంద్రబాబు పాలనలో సంక్షోభంలో కూరుకుపోయారని ఆరోపించారు. నిరు పేదలైన ఎస్సీలు డాక్టర్లు కావడం ఇష్టం లేకే చంద్రబాబు ప్రభుత్వ రంగంలోని వైద్య కళాశాలలను ప్రైవేటు పరం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఆందోళన అంతం కాదిది.. ఆరంభం అని గుర్తుంచుకుని తక్షణమే ప్రైవేటీకరణకు స్వస్తి పలకాలని ఆయన హితవు పలికారు. లేని పక్షంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పాదాల సాక్షిగా ఆత్మాహుతికి సిద్ధమని సుధాకర్‌బాబు ప్రకటించారు. మాజీ ఎంపీ, విజయవాడ, గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గాల పార్టీ పరిశీలకుడు మోదుగుల వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ, చంద్రబాబు అనుసరిస్తున్న ప్రైవేటీకరణ విధానాలు పెత్తందారులకు వరం – పేదలకు శాపం అని వ్యాఖ్యానించారు. రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్న చంద్రబాబు వైఖరి చూసి ఎన్టీయార్ విగ్రహాలు కూడా సిగ్గుతో తల దించుకుంటున్నాయని తెలిపారు. కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను అడ్డుకోకుండా చోద్యం చూస్తున్న పవన్ కల్యాణ్ "రీల్ హీరో – రియల్ జీరో" అని ఎద్దేవా చేశారు. పొన్నూరు నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ మాట్లాడుతూ, పేద విద్యార్థులు ఇంగ్లీష్ మీడియంలో చదవడమే పాపంగా భావించే చంద్రబాబు, వారు డాక్టర్లు కావడం తట్టుకోలేకే ప్రభుత్వ రంగంలో ఉన్న మెడికల్ కళాశాలలను దుర్మార్గంగా ప్రైవేటీకరణ చేస్తున్నారని ధ్వజమెత్తారు. తెనాలి నియోజకవర్గం సమన్వయకర్త అన్నాబత్తుని శివకుమార్ మాట్లాడుతూ, దేశంలో ఏ పాలకుడైనా పోరాడి మరీ మెడికల్ కాలేజీలు సాధించుకుంటారు కానీ.. ఏపీ ముఖ్యమంత్రి మాత్రం తన హయాంలో ఒక్కటంటే ఒక్క మెడికల్ కాలేజీ కూడా తేలేకపోయారని విమర్శించారు. పైపెచ్చు వైయస్ జగన్ తెచ్చిన కళాశాలలను ప్రైవేటీకరించడం నీతిమాలిన చర్యగా అభివర్ణించారు. తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త వనమా బాల వజ్రబాబు, మంగళగిరి సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి మాట్లాడుతూ, పీపీపీ విధానం అంటూ అన్ని ప్రభుత్వ వ్యవస్థలను ప్రైవేటుకు అమ్ముకోవడం ద్వారా కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాయడమే చంద్రబాబు విజన్ అని మండిపడ్డారు. జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ, పేదవాడు డాక్టర్ కావాలన్న కలని నిజం చేసి, పేదవాడు డబ్బులకు ఇబ్బంది పడకుండా వైద్యం అందాలన్న వైయస్ జగన్ సంకల్పానికి తూట్లు పొడిస్తే సహించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు పాపతోటి అంబేద్కర్, దూపాటి వంశీ, బోడపాటి కిషోర్, ఈచంపాటి వెంకటకృష్ణ (ఆచారి), గేదెల రమేష్, పూనూరి నాగేశ్వరరావు, గులాం రసూల్, మస్తాన్‌వలి, పరిశపోగు శ్రీనివాసరావు, బత్తుల దేవానంద్, మండేపూడి పురుషోత్తం, పానుగంటి చైతన్య, షేక్ రబ్బానీ, పేటేటి నవీన్, గుంటూరు ఈస్ట్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు అంకాల రాజు, మంగళగిరి అధ్యక్షుడు భూషణం, తెనాలి అధ్యక్షుడు అవీష్, తాడికొండ అధ్యక్షుడు రాజు, ప్రత్తిపాడు అధ్యక్షుడు పున్నారావు, ఆలా కిరణ్, రాచకొండ రాజు, కానూరు శశి, దినేష్, ప్రసన్న, మాదాసు భాగ్యారావు, జంగం దాసు తదితరులు పాల్గొన్నారు.

## అవార్డులు పంపిణీ చేసిన జీవీ

(మొదటి పేజీ తరువాయి)

అధ్యక్షులు మాచర్ల బుజ్జికి అందజేయడం జరిగినది జాషువా ప్రతిభ పురస్కారం అందుకోవటం పట్ల రాష్ట్రంలోని వైద్య మిత్రాలు ఆయనకు శు భాకాంక్షలు తెలియజేశారు వారి లో టిడిపి జిల్లా నాయకులు పళ్ళ మీసాల దాసయ్య వైద్య మిత్ర రాష్ట్ర కార్యదర్శి హరిబాబు నాయక్ పలనాడు జిల్లా వైద్య మిత్ర కార్యదర్శి వెంకటేశ్వర్లు , హనుమంతరావు, ఎం శ్రీనివాసరావు నాగేశ్వరరావుగవర్నమెంట్ హాస్పటల్ సిబ్బంది సాగర్. బాబు, టినిల్ బాబు తదితరులు ఉన్నారు

# సినిమాటిక్కెట్ల రేటు పెంపు ప్రేక్షకుల వ్యతిరేక చర్య

**– డబ్బింగ్ సినిమాకు అనుమతా?**
**– టిక్కెట్టు రేట్లు తగ్గిస్తే ఎక్కువమంది ప్రేక్షకులు చూసే అవకాశం**
**– 'మా–ఏపి దిలీప్ రాజా**

**తెనాలి, మేజర్ న్యూస్ :**



కన్నడ భాషలో చిత్రీకరించిన 'కాంతర' సినిమా టికెట్ రేట్లు తెలుగు రాష్ట్రాల్లో పెంచడం ప్రేక్షకుల వ్యతిరేక చర్యగా రెండు ప్రభుత్వాలు పరిగణలోకి తీసుకోవాలని 'మా–ఏపీ' వ్యవస్థాపకులు, సినీదర్శకుడు దిలీప్ రాజా అన్నారు. స్థానిక మా–ఏపి కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి సానుభూతి ఉంటె పన్ను రాయితి ఇవ్వాలిగాని టికెట్లు రేట్లు పెంచి ప్రేక్షకుల మెడలో గుదిబండను వేయడం సముచితం కాదని ఆయన తెలిపారు . టికెట్ ధరలపెంపు అంశాన్ని హైదరాబాద్ హైకోర్టు సీరియస్ గా పరిగణించిన నేపధ్యంలో ప్రభుత్వాలు కూడ సహేతుక నిర్ణయం తీసుకోవలసిందిగా దిలీప్ రాజా తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలకు మనవి చేశారు.

రాష్ట్రంలో తీసిన తెలుగు సినిమాలకు ఈ బంపర్ ఆఫర్ వర్తించకపోవడం దురదృష్టకరమన్నారు. సినిమా నచ్చితే ప్రేక్షకులు ధియేటర్లకు 'క్యూ' కడతారని, రేట్లు పెంచితే దోపిడీ అవుతుందని దిలీప్ రాజా వ్యాఖ్యానించారు. కాంతార తెలుగు డబ్బింగ్ సినిమా బయ్యర్ల జేబులు నింపడం అవసరమా? వినోదాన్ని బ్రతికిస్తున్న తెలుగు ప్రేక్షకుడిపై అధికభారం తొలగించడం అవసరమా? ప్రభుత్వమే విజ్ఞతతో నిర్ణయం తీసుకోవలసిందిగా ఆయన కోరారు. ఆంధ్రాలో సినిమాలు తీసే నిర్మాణ సంస్థలకు ప్రభుత్వం అందిస్తున్న ఫలాలు రాష్ట్ర విభజన అనంతరం ఒక్క నిర్మాణ సంస్థకు దశాబ్ద కాలంగా ఎలాంటి రాయతీలు ఇవ్వకపోవటం చూస్తుంటే ఆంధ్రలో సినీపరిశ్రమ అభివృద్ధి కోసం ప్రభుత్వ చిత్తశుద్ధిని ప్రశ్నించడం మినహా చేయగలిగింది ఏమీ లేదని ఆయన నిస్సహాయత వ్యక్తం చేశారు.

# ఘనంగా శ్రీ విఖాసన శ్రీనివాస ట్రస్ట్ వార్షికోత్సవం

**తెనాలి, మేజర్ న్యూస్ :** సామాజిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక, ధార్మిక సేవా కార్యక్రమాలే లక్ష్యంగా ఏర్పడిన శ్రీ విఖనస శ్రీనివాస ట్రస్ట్ ప్రథమ వార్షికోత్సవం పురస్కరించుకుని స్థానిక నాజంపేటలోని మన ఇల్లు వృద్ధాశ్రమంకు మంగళవారం నిత్యవసర సరుకులను ట్రస్ట్ సభ్యులు అందజేశారు. ఆశ్రమం నిర్వాహకులు చుండూరు మురళీ జగన్మోహన్ రావు, భారతీలకు ట్రస్టు ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు ఆర్ వి కిరణ్ కుమార్ అధ్యక్షతన నిత్యవసర సరుకులను, పండ్లు ను ట్రస్ట్ సభ్యులు ఆశ్రమానికి అందజేశారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ సామాజిక ఆధ్యాత్మిక సాంస్కృతిక ధార్మిక సేవా కార్యక్రమాలు గత సంవత్సరం ఏర్పడిన శ్రీ విఖనస శ్రీనివాస ట్రస్ట్ ప్రథమ వార్షికోత్సవం జరుపుకోవడం సంతోషకరమన్నారు. ట్రస్టు చేపడుతున్న సేవా కార్యక్రమంలో భాగంగా మంగళవారం మన ఇల్లు వృద్ధాశ్రమ వాసులకు పలు రకాల నిత్యవసర వస్తువులను అందజేయడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో దాతల సహకారంతో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ట్రస్ట్ చేపట్టే కార్యక్రమాలకు సహకరిస్తున్న దాతలకు ధన్యవాదాలు తెలిపారు. వృద్ధాశ్రమ నిర్వాహకులు



మురళీ జగన్మోహన్ రావు మాట్లాడుతూ ఒక మంచి ఆశయంతో శ్రీ విఖనస శ్రీనివాస ట్రస్టు ఏర్పడడం ముదాహమన్నారు. ట్రస్టు భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షిస్తూ, ఆశ్రమ వాసుల కొరకు నిత్యవసర వస్తువులు అందజేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు మూర్తి వెంకటేశ్వరరావు, గుడివాడ బాలకృష్ణ, మడుపల్లి చంద్రశేఖర్, జంజం రామారావు, సభ్యులు గోలి సోమశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవుల రక్షణ కొరకు ప్రత్యేక చట్టాన్ని కోరుతూ భారీ ర్యాలీ

**– ర్యాలీలో పాల్గొన్న వందలాదిమంది క్రైస్తవులు**

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** మంగళవారం నరసరావుపేట పట్టణం వెస్ట్ పారిస్ లూథరన్ చర్చి నుండి పల్నాడు కలెక్టరేట్ వరకు పలు క్రైస్తవ సంఘాలు ప్రధానంగా యూపీఎఫ్ఎన్, రొంపిచర్ల మండల పాస్టర్ల ఫెలోషిప్, లూథరన్ చర్చ్ ఆర్.సి.యం చర్చ్ నా ఆధ్వర్యంలో భారీ ర్యాలీ జరిగింది తొలుత వెస్ట్ ప్యారిస్ చర్చి కమ్యూనిటీ హాలులో ఆల్ ఇండియా క్రిస్టియన్ యూత్ అసోసియేషన్, యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ పలు ప్రధాన క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ జరిగింది పాస్టర్ల రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ లో ప్రధాన ప్రసంగీకుడిగా ప్రసంగించిన ప్రముఖ సామాజికవేత్త, ఆలిండియా క్రిస్టియన్ యూత్ అసోసియేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ గొల్లమూడి రాజా సుందర్ బాబు ప్రసంగిస్తూ, గత నాలుగు వందల సంవత్సరాల క్రితం నుండి పలు క్రైస్తవ మిషనరీలు అడవిలాగా ఉన్నటువంటి భారతదేశాన్ని విద్య వైద్య సాంకేతిక రంగాలలో రాజకీయ రంగాలలో, సామాజిక రంగాలలో ఊహించలే రీతిగా భారతదేశాన్ని మార్చివేశారని, క్రీస్తు ప్రేమను శాంతిని సమాధానాన్ని సమాజంలో అందిస్తున్న క్రైస్తవ పాస్టర్లు చర్చిల సంస్థలను పై దాడి చేసి హింసించడం భావ్యమా సమంజసమా అని ప్రశ్నించారు భారత రాజ్యాంగం మత స్వేచ్ఛను కల్పిస్తే కొన్ని మతాలలోని ఉన్న అసమానతలు కారణంగా చాలామంది భారతీయులు క్రైస్తవ మతం పట్ల మొగ్గు చూపుతున్న తరుణంలో, మతమార్పిడి వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి పాస్టర్లను జైలు పాలు చేసి కనీసం బెయిల్ కూడా లేకుండా ఇబ్బంది పెడుతున్న విధానం భారత రాజ్యాంగం ప్రకారం మత స్వేచ్ఛకు విరుద్ధమని డాక్టర్ గొల్లమూడి అన్నారు ముఖ్య అతిథులుగా షాలోమ్ చర్చి వ్యవస్థాపకులు రెవరెండ్ సుధీర్ కుమార్, యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ నరసరావుపేట జిల్లా అధ్యక్షులు ఆర్చిరావులు మాట్లాడుతూ, భారతదేశంలో ఉన్న ప్రస్తుత పరిస్థితులను బట్టి ప్రధానంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చర్చిలు పాస్టర్లు క్రైస్తవుల పరిరక్షణ కోసం ఒక క్రైస్తవ అత్యాచార చట్టాన్ని రూపొందించడం సమంజసమని ప్రసంగించారు.






వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలు తమ బాధలు చెప్పుకొనటం సమంజసమని రాజ్యాంగం అటువంటి హక్కును కల్పించిందని ఆ విధానంలో పాస్టర్లు క్రైస్తవులు చర్చిల సమస్యల పైన ప్రభుత్వం పట్టించుకోవాలని ప్రభుత్వానికి వారు ఇరువురు విజ్ఞప్తి చేశారు సభకు పాస్టర్ రెవరెండ్ పి సుబ్బారావు సభా అధ్యక్షత వహించారు సభలో పాస్టర్ రెవరెండ్ రత్నకుమార్ పాస్టర్ తిమోతి, జీవరత్నం, ఏసు పాదం పాస్టర్ వీరారెడ్డి పాస్టర్ డేవిడ్ రాజులు పాల్గొని ప్రసంగించారు నరసరావుపేట రైల్వే స్టేషన్ మెయిన్ గేట్ వద్ద నుండి పల్నాడు కలెక్టరేట్ వరకు జరిగిన ర్యాలీలో వందలాదిమంది క్రైస్తవులు ప్రధానంగా ఇద్వా సంఘ సభ్యులు, వెస్ట్ పారిస్ స్త్రీలు సమాజం వారు పాల్గొన్నారు. ర్యాలీ తదనంతరం చాలా సేపు క్రైస్తవులు పాస్టర్లు పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ కలెక్టరేట్ వద్ద ఆందోళన నిర్వహించగా జిల్లా రెవెన్యూ అధికారి మురళి, విషయాన్ని గ్రహించి మెమోరాండం తీసుకొనివెందుకోసం నరసరావుపేట తాసిల్దార్ సుధాకర్ ని పంపించగా నాయకులు అందరూ 16 డిమాండ్లతో కూడిన వెన్నుపత్రాన్ని సమర్పించారు.

# ఉద్యోగ విరమణ పొందిన పోలీసు సిబ్బందికి ఘన సన్మానం



**పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్ :** మంగళవారం ఉద్యోగ విరమణ పొందిన పోలీసు సిబ్బందిని ఘనంగా సత్కరించడం జరిగింది ఉద్యోగ విరమణ పొందిన అధికారులు ఏఎస్సై 1289 ఎస్.కె . ఎ.మస్తాన్ వలి ఏ.ఆర్ హెడ్ కానిస్టేబుల్: ఎస్.కె మౌలాలి జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు సన్మాన కార్యక్రమం జరగగా, జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు, ఐపిఎస్ పూలమాలలు, దుశ్శాలువాలతో సత్కరించి, సేవల పట్ల గౌరవాన్ని తెలిపి ఉద్యోగ విరమణ పొందిన అధికారుల సేవలను ప్రశంసించారు.

**అధికారుల సేవా విస్తృతి :**

ఏఎస్సై 1984 లో చేరి సుమారు 40 సంవత్సరాల సేవ హెడ్ కానిస్టేబుల్ 1983 లో చేరి సుమారు 42 సంవత్సరాల సుదీర్ఘ సేవ పూర్తి చేశారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నిబద్ధతతో విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందుతున్న వారి సేవల వెనుక కుటుంబ సభ్యుల త్యాగం, సహకారం ఎంతో ఉంది అని అభినందించారు మీరు అందించిన సేవలు భావితరాలకు ఆదర్శంగా నిలుస్తాయి దేవుడు మీకు ఆయురారోగ్యాలను ప్రసాదించాలని,మీ కుటుంబ సభ్యులతో శేష జీవితం సుఖసంతోషాలతో గడపాలని కోరుకుంటున్నాను అని ఎస్పీ ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా ఎస్పీ తో పాటు అదనపు ఎస్పీ అడ్మిన్ జే వి.సంతోష్ ,అదనపు ఎస్పీ ఏ.ఆర్ వి.సత్తి రాజు డీఎస్పీ ఏ.ఆర్ మహాత్మా గాంధీ రెడ్డి వెల్ఫేర్ ఆర్.ఐ ఎల్. గోపీనాథ్ ఎం టి ఆర్.ఐ ఎస్.కృష్ణ ఏ ఎన్ ఎస్ ఆర్.ఐ యువరాజ్ పల్నాడు జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు టి మాణిక్యాల రావు పోలీసులు, వారి కుటుంబ సభ్యులు.

# ఉత్తమ సేవలకు సత్కారం

**– ఆశ్రయ చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో సేవారత్న అవార్డ్ల ప్రధానం**




**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :**

అవసరతలో ఉన్నవారిని గుర్తించి వారికి చేయోత నందిస్తూ.. ఉత్తమ సేవలు అందిస్తున్న సంస్థల ప్రతినిధులకు ఆశ్రయ చారిటబుల్ ట్రస్టు ఆధ్యర్యంలో ఉత్తమ సేవరత్న అవార్డుల ప్రధానోత్సవం ఘనంగా జరిగింది. మంగళవారం పట్టణంలోని పరివం–్తన ఆశ్రమ పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమానికి సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు అచ్చిరెడ్డి సభాధ్యక్షత వహించారు.ముఖ్య అతిథిగా హాజరు అయిన ట్రస్టు చైర్మన్ దీపాల పరంధామయ్య... మాట్లాడుతూ ప్రభుత్వంతోపాటు స్వచ్ఛంద సేవా సంస్థలు కూడా ఇతోధిక సేవలు అందిస్తున్నాయన్నారు. ఉత్తమ సేవ అందిస్తున్న వారిని గుర్తించి, వారిని సత్కరించుకోవడం మన బాధ్యతన్నారు. అనంతరం అవార్డ్ గ్రహీతలు అయిన డాక్టర్ ప్రభాకర్ జాలా అడ్వకేట్ కడప,గార్లపాటి దాసు క్రోసూరు, పల్లెపోగు రవిరాజ్ చిలకలూరిపేట,నన్నెపాగ ప్రశాంతి గుంటూరు, బుల్లా రాజారావు మంగళగిరి, పల్లపోతుల గోపాల్ మైలవరం,డాక్టర్. జె వి సుధీర్ కుమార్ గుంటూరు, కిలారి శ్రీపద్మలత గుంటూరు, ముక్తిపూడి సత్య కిరణ్ సత్తెనపల్లి,ఎరుకల శంకరయ్య హిందూపురం వారికి సేవారత్న అవార్డ్ అందచేయటం జరిగింది. సర్టిఫికెట్ మెమెంటో అందచేయటంతో పాటు శాలువాతో సన్మానించటం జరిగింది. ఈ సందర్భంగా అవార్డ్ గ్రహీతలు సొసైటీకి చేసిన సోషల్ సర్వీసు కు పలువురు కొనియాడారు. సోషల్ సర్వీస్ చేసిన వారిని గుర్తించి వారికి అవార్డ్ అందచేసిన ఆశ్రయ చారిటబుల్ ట్రస్టు వారికి అభినందనలు తెలియచేశారు. ఈ సందర్భంగా పరివర్తన ఆశ్రమ పాఠశాలకు ఒక బస్తా బియ్యం ట్రస్టు చైర్మన్ దీపాల పరంధామయ్య అందచేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు క్రీడారత్న కురం శివరామ శేషయ్య,ముదిగొండ ఈశ్వర్, వెల్లటూరి మహేష్, మన్నం చిన కోటేశ్వరరావు, బండారు రవి తదితరులు పాల్గొన్నారు.



# నకరికల్లు సొసైటీ అధ్యక్షులుగా తిరుమలశెట్టి ప్రమాణ స్వీకార మహోత్సవం

**నకరికల్లు మేజర్ న్యూస్ :**



నకరికల్లులో తెలుగుదేశం పార్టీ కష్ట సమయంలో ఉన్నప్పుడు పార్టీ పగ్గాలు చేపట్టి పార్టీ పటిష్ఠతకు శక్తి వంచన లేకుండా కృషి చేసి పార్టీకి పూర్వ వైభవాన్ని తిరిగి తెచ్చిన యువ నాయకుడు తిరుమలశెట్టి వెంకట్రావు ప్రమాణ స్వీకార మహోత్సవం బుధవారం మధ్యాహ్నం గం. 12–15 ని.లకు నకరికల్లు పార్టీ ఆఫీసులో ఉంది సత్తనపల్లి శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ. నరసరావుపేట పార్లమెంటు సభ్యులు. లావ్ శ్రీకృష్ణదేవరాయలు వారి ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో నకరికల్లు మండల కూటమి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# గుండె జబ్బుతో బాధపడుతున్నవినోద్‌కు ఆర్థిక సహాయం

**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** గుంటూరు అమరావతి రోడ్డు లాడ్జి సెంటర్లో గత కొన్ని సంవత్సరాలుగా వినీత్ సెల్ కేర్ పేరుతో మొబైల్ షాప్ నడుపుతున్న వినోద్ గత కొంతకాలంగా గుండె జబ్బుతో బాధపడుతున్న వినోద్ కు తోటి మొబైల్ షాపు వారు తనకు తోడుగా తన వంతుగా సహాయం చేయాలి అనే ఉద్దేశంతో బ్రాడీపేట నాలుగో లైన్లో మణికంఠ మొబైల్ మోహన్ తన వంతుగా స్నేహితులతో పాటు మొబైల్ షాపు వారిని కూడా కలుపుకుంటూరూ. 50వేల సేకరించారు. తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు నసీర్ అహ్మద్, మొబైల్ షాప్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సెల్ బాబు చేతులు మీదుగా అసోసియేషన్ సభ్యుల సమక్షంలో గుండె జబ్బుతో బాధపడుతున్న వినోద్ కి ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా గుంటూరు మొబైల్ షాప్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సెల్ బాబు మాట్లాడుతూ తనవంతుగా ఏదైతే గుండెజబ్బుతో బాధపడుతున్న వినోద్ కి ప్రభుత్వం తరపునుంచి సీఎం రిలీఫ్ ఫండ్ కింద ఆర్థిక సాయం చేయవలసిందిగా గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు నసీర్ అహ్మద్ ని తెలిపారు.

స్పందించిన ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ మాట్లాడుతూ ఈ సమాజంలో ఉన్న ప్రతి యువత తోటి వారికి సహాయం చేయాలి అనే ఉద్దేశంతో ముందుకు రావాలి,అలాగే మొబైల్ షాప్స్ అసోసియేషన్ తోటి మొబైల్ షాప్ వారికి అండగా ఉంటూ వారి వ్యాపారాలు బలోపేతానికి కృషి చేయాలని ప్రెసిడెంట్ సెల్ బాబుని కోరారు. తన వంతుగా ఈ విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సీఎం రిలీఫ్ ఫండ్ కింద ఆర్థిక సాయం అందిస్తాను సభాముఖంగా తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు ,కొనకళ్ళ సత్యనారాయణ,మోహన్, సర్దార్, మస్తాన్, జుబేర్, జిలాని, రెహమాన్, సమీర్ తదితరులు పాల్గొన్నారు.



# భర్తను హత్య చేయించిన భార్య, ప్రియుడు అరెస్ట్

**– రోడ్డు ప్రమాదంగా చిత్రీకరణ**
**– ఎస్పీ వకుల్ జిందాల్**



**గుంటూరు జిల్లా క్రైమ్, మేజర్ న్యూస్ :** ఆస్తి కోసం భర్తను హత్య చేయించిన భార్య, ప్రియుడు తో పాటు మరొక వ్యక్తిని మంగళవారం మేడికొండూరు పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్ట్ వివరాలను జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఆయన మాటల్లో.. గుంటూరు శివారు పెద్ద పలకలూరు గ్రామానికి చెందిన చెన్నంశెట్టి గోవింద రాజులు (40) కు సత్తెనపల్లి కి చెందిన లక్ష్మి అనే మహిళతో సుమారు 15 సం.ల క్రితము వివాహం జరిగింది. గోవిందరాజులు ఆటో డ్రైవర్ గా పనిచేస్తూ, మద్యం సేవిస్తూ ఉండేవాడని, మద్యం తాగుతున్నాడనే కారణంతో లక్ష్మి తన భర్తతో మనస్పర్ధలు వచ్చి సుమారు 6 సం.లుగా సత్తెనపల్లి వెళ్ళి జీవనం సాగిస్తుంది. ఈ క్రమములో లక్ష్మికి నిందితుడు పేర్నెపాటి. వెంకటేశ్వర్లుఏవెంకట్‌తో క్యాటరింగ్ పనులకు వెళ్ళినపుడు పరిచయం ఏర్పడినది. ఆ పరిచయం కాస్త వివాహేతర సంబందంకు దారితీసింది. అత్తమామల నుండి రావలసిన ఆస్తి రాకుండా పోతుందని, ఆస్తిని దక్కించుకోవడానికి తన భర్తను చంపితే మనం నాకు వచ్చిన ఆస్తితో జల్సా చేసుకోవచ్చని వెంకటేశ్వర్లకు ఆమె చెప్పింది. ఈ నేపథ్యంలో వెంకటేశ్వర్లు అతని స్నేహితుడు అయిన షేక్ ఖాసిం సైదా తో కలసి ది 18.09.2025 వ తేదీ సుమారు మద్యాహ్నం 1.00 గం.ట సమయములో AP39 UP7391 ఆటోలో నిందితులు ఇరువురు మృతుని ఇంటి వద్దకు వెళ్ళగా, మృతుడు తన ఇంటి బయట ఉండటం గమనించి మృతునితో ఇది వరకే పరిచయం ఉన్న పెర్నెపాటి. వెంకటేశ్వర్లు మృతున్ని మద్యం తాగేందుకు వెళదాము రమ్మని చెప్పి ఆటో ఎక్కించుకుని తీసుకు వెళ్లారు. ఫిరంగిపురంలో మద్యం తీసుకుని, ఫిరంగిపురం, నరసరావుపేటలో అందరూ మద్యం తాగి తరువాత సాతులూరు పెదరెడ్డి పాలెం గ్రామాల మద్యలో గల NSP కాలువ ప్రక్కన మరలా అందరూ మద్యం త్రాగుటకు కూర్చొని పేర్నెపాటి వెంకటేశ్వర్లు ఏవెంకట్ మృతునితో గొడవ పెట్టుకుని అతని చేతులతో కొట్టి, చంపేందుకు అతని మొల తాడను అతని గొంతుకు బిగించి లాగగా కొంచెం స్పృహతప్పి పడిపోగా, అటువైపు ఎవరో వస్తున్నట్టు అలికిడి కాగా మృతుణ్ణి మరలా ఆటో ఎక్కించుకుని, సత్తెనపల్లి మండలంలోని అబ్బూరు గ్రామ శివారులోని మర్రి చెట్టు వద్ద మృతుణ్ణి ఆటోకి ఆనించి మెడపై గట్టిగా అదమగా మృతుడు చనిపోయాడని తెలిసినది. ఈ విషయాన్ని మృతుని భార్య అయిన లక్ష్మి ఫోన్ ద్వారా ప్రియుడు పేర్నెపాటి వెంకటేశ్వర్లు చెప్పారు. కేసు మీ మీదకు రాకుండా ఉండాలంటే మృతుని శవాన్ని ఎక్కడైనా రోడ్డుపై పడవేసి రోడ్డు ప్రమాదంలా చిత్రీకరించే విధంగా చేయ మని లక్ష్మీ వారికి సలహా ఇచ్చింది. ఆమె సలహా మేరకు.. పేర్నెపాటి. వెంకటేశ్వర్లు, Sk. ఖాసిం సైదా ఇద్దరు మృతుని శవాన్ని ఆటోలో సీటు వెనుక గల సందులో పెట్టి, సత్తెనపల్లి చుట్టు ప్రక్కల గ్రామాలలో ఆటోలో తిప్పి అక్కడ శవాన్ని పడవేస్తే అనుమానము వస్తుందని, మృతుని ఊరికి దగ్గరలోనే అతని శవాన్ని పడవేస్తే మందు తాగి రోడ్డుపై పోతుండగా ఏదో వాహనము గుద్ది చనిపోయి ఉంటాడని అందరూ అనుకుంటారని గోవిందరాజు ఊరికి దగ్గరలో పడవేస్తే వారిపై అనుమానం రాదనుకుని మృతుని శవాన్ని పేరేచర్ల తీసుకుని వచ్చి, తెల్లవారు జామున సుమారు 2.30గం.ల సమయములో పేరేచర్ల – పలకలూరు రోడ్డులో పేరేచర్ల ఊరి బయట తారు రోడ్డుపై పడవేసి వెళ్ళిపోవడం జరిగింది. మృతుని తండ్రి సూర్యనారాయణ తన కుమారుడు మృతిపై అనుమానాలు వ్యక్తం చేస్తూ మేడికొండూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. గుంటూరు జిల్లా ఎస్పి వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు, తుళ్ళూరు SDPO, T.మురళీ కృష్ణ ఆద్వర్యంలో ప్రత్యేక శ్రద్ధ వహించి సీసీటీవీ ఫుటేజ్ మరియు సాంకేతిక ఆధారాల ఆధారంగా సమర్ధవంతముగా కేసును సమగ్ర దర్యాప్తు చేసి హత్య గావించబడినట్లు పోలీసులు నిర్ధారించారు. కేసుకు సంబంధించి పేర్నెపాటి. వెంకటేశ్వర్లు, షేక్ ఖాసిం సైదా, ఏ అండా, చెన్నంశెట్టి లక్ష్మిలను మేడికొండూరు పోలీసులు అరెస్ట్ చేశారు. కేసులో ప్రతిభ కనబరిచిన సీఐ SK.నాగూర్ మీరా సాహెబ్, ఎస్సైలు SK.ఖాజీ బాబు, V. సుబ్బారావు , SK .జాన్ సైదా, M . సురేష్, S.V.నాగేశ్వరరావు, SK బాజీ సాహెబ్, B.లక్ష్మి దేవిలను ఎస్పీ, ప్రశంసా పత్రాలను అందించారు.

# పశువుల పెంపకం, ఆక్వా రంగంలో వృద్ధికి అవకాశాలు

**– 16 శాతం వృద్ధి రేటు లక్ష్యంగా పని చేయాలి**
**– జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా**





**పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** పశువుల పెంపకం, ఆక్వా రంగాల్లో అబివృద్ధికి జిల్లాలో ఉన్న అవకాశాలు వినియోగించుకుని 16 శాతం వృద్ధి సాధించేలా పశు సంవర్ధక, మత్స్య శాఖలు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లోని ఎస్సార్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలునందు పశు సంవర్ధక శాఖ, మత్స్య శాఖలపై సమీక్ష నిర్వహించారు. నాణ్యమైన పశువులను పెంచడం ద్వారా పాలు, మాంసం ఉత్పత్తి పెంచే అవకాశాలు దృష్టి సారించాలన్నారు. ఉపాధి హామీ పథకం కింద 2000 పశువుల షెల్టర్ల నిర్మాణానికి అనుమతులకు దస్త్రం సమర్పించాలన్నారు. జిల్లాలో 50,000 కృత్రిమ గర్భధారణ లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. 1,17,000 ఎకరాల్లో ఆక్వా పెంపకం చేపట్టాలన్నారు. మత్స్యకార యోజన వంటి పథకాల గురించి అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రామారావు, జిల్లా మత్స్య శాఖ అధికారి వెంకట రావు, మైక్రో ఇరిగేషన్ పీడీ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# జీఎస్టీపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు: జెసి

**గుంటూరు, మేజర్ న్యూస్ :**
జిల్లాలో వస్తు సేవల పన్ను (జీఎస్టీ) 2.0పై విస్తృతంగా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ , జీఎస్టీ జిల్లా నోడల్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ తెలిపారు. గ్రామ, మండల స్థాయిలో అవగాహన సదస్సులు ప్రారంభించామన్నారు. వివిధ ప్రాంతాలలో హోర్డింగ్స్, ఫ్లెక్సీలు ఏర్పాటు చేశామని, కరపత్రాలు పెద్ద ఎత్తున ముద్రించి పంపిణీ చేస్తున్నామని చెప్పారు. అక్టోబర్ 1, 3 తేదీల్లో జిల్లా, మండల, ఆర్ ఎస్ కె స్థాయి వరకు వ్యవసాయ పనిముట్ల ప్రదర్శన, అవగాహన సదస్సులు ,ట్రాక్టర్ ర్యాలీలు నిర్వహణ వంటి వ్యవసాయ శాఖ చేపట్టనుందన్నారు. ఎరువులు, పురుగు మందులు, సూక్ష్మ పోషకాలు, జీవ సంబంధమైన పురుగు మందులపై 12 శాతం నుండి 5 శాతం వరకు జీఎస్టీ తగ్గింపు జరిగిందన్నారు. ట్రాక్టర్ విడిభాగాలకు 18 శాతం నుండి 5 శాతం వరకు, వ్యవసాయ అనుబంధ మత్స్య, పశు సంవర్ధక తదితర రంగాలలోని తయారీ, ఉత్పత్తులు, ఉప ఉత్పతులలో మొత్తంగా 837 వస్తువులకు 18 శాతం నుండి 5 శాతం వరకు తగ్గింపు జరిగిందన్నారు. జీఎస్టీ తగ్గింపుతో సన్న , చిన్న కారు రైతులకు భారీ ఊరట లభిస్తుందని, రైతులకు కొనుగోలు శక్తి పెరుగుతుందని చెప్పారు. జీఎస్టీ –2.0 సంస్కరణల వల్ల లాభాలను, పన్ను తగ్గింపు వల్ల ధరల వ్యత్యాసంను ప్రతి రైతుకు అర్థమయ్యే విధంగా పూర్తి స్థాయి సమాచారంతో అవగాహన సదస్సులలో తెలియజేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

# సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ



**తెనాలి, మేజర్ న్యూస్ :** పేదల ఆరోగ్య పరిరక్షణకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో నియిజకవర్గం పరిధిలోని ఆరుగురు లబ్ధిదారులకు ఆయన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందించారు. రూ. 5.35 లక్షల విలువైన చెక్కులను ఆయన అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం సహాయ నిధి పేదల ఆరోగ్యానికి అండగా నిలుస్తున్నదన్నారు. కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# మస్కులర్ డిస్ట్రోఫీ పేషెంట్లకు ట్రై సైకిల్స్ పంపిణ

**– ఏపీ రేర్ డిసీజ్ ఆర్గనైజేషన్ చేయూత ఫౌండేషన్ చైర్మన్ జల్ది అనిల్ కుమార్**




**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రేర్ డిసీజ్ ఆర్గనైజేషన్ చేయూత ఫౌండేషన్ చైర్మన్ జల్ది అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్లోని హై పెన్షన్ రూ. 15 వేలు పెన్షన్ వరల్డ్ మస్క్యులర్ డిస్ట్రోఫీ డే సందర్భంగా స్ఫూర్తితో వారికి ట్రై సైకిల్స్,ఎలక్ట్రానిక్ అడ్వాన్స్ సైకిల్స్ ను సోమవారం అందజేశారు. ఒక్కొక్క సైకిల్ రూ. లక్ష చేసే విలువ గల సైకిల్ పంపిణీ చేసినట్లు తెలిపారు. మస్కల డిస్ట్రోఫీ సీరియస్, సివియర్ డిసీజెస్ లో ఒకటి సైకిల్స్ తీసుకున్న వారు చాల మనస్ఫూర్తిగా వారిలో ధైర్యాన్ని నింపుతుందని హర్ష భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అనేక మంది పాల్గొని ఆనందం ఇలాంటి ప్రోగ్రామ్స్ మరిన్ని చేయాలని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జల్ది అనిల్ కుమార్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ యువతకు ఉపాధి కల్పించడంలో ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నారని ఆయనను ఆదర్శంగా తీసుకొని నా వంతు సహకారంగా పేదవారికి సహాయ సహకారాలు అందిస్తున్నట్లు జల్ది అనిల్ కుమార్ తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వంలో అభివృద్ధి ముందంజలో దూసుకుపోతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ ను సింగపూర్ గా చేయాలని లక్ష్యంతో ఉన్నారని పేర్కొన్నారు. సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలలో మంచి స్పందన వస్తుందన్నారు. ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఆశయాలు కనుగుణంగా ముందుకు వెళ్తామని జల్ది అనిల్ కుమార్ తెలిపారు.

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తా : పండ్ల మంగయ్య

**– రాష్ట్ర వాలంటీర్ విభాగం జాయింట్ సెక్రటరీ నియామకంపై హర్షం వ్యక్తం**
**– మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి కృతజ్ఞతలు**



**మాచర్ల మేజర్ న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని మాచర్ల మండలం పశువేముల గ్రామానికి చెందిన వైసీపీ నేత పండ్ల మంగయ్య (మనోజ్) అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పార్టీలో తన సేవలను, కృషిని గుర్తించి మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర వాలంటీర్ విభాగం జాయింట్ సెక్రటరీగా తనను పార్టీ అధిష్టానం నియమించడం జరిగిందన్నారు. అధిష్టానం ఆదేశాల మేరకు తనపై పెట్టిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని ఆయన తెలిపారు. అలాగే మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆశీస్సులతో తన నియామకంపై ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి ఆదేశాల మేరకు నియోజకవర్గంలో పర్యటిస్తూ పార్టీ అభివృద్ధికి క్షేత్రస్థాయిలో కృషి చేస్తానన్నారు. తన నియామకంపై పార్టీ పెద్దలకు, వైఎస్ఆర్సీపీ శ్రేణులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## శాంకరీ మాతకు విశేష పూజలు




**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్ :** గుంటూరు మండలం లాలుపురం గ్రామంలోని శ్రీ శాంకరిమాత ఆలయంలో దసరా శరన్నవరాత్రులు ఘనంగా జరుపుతున్నారు. ప్రతి రోజు అమ్మవారికి ప్రత్యేక అలంకారాలను ఏర్పాటు చేస్తున్నారు. మహిళలచే సామూహిక కుంకుమార్చన కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు దేవరపల్లి ప్రసాద్ ఆధ్వర్యంలో కొనసాగిస్తున్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలను అందిస్తున్నారు. ఏసీబీ డీఎస్పీ ప్రతాప్ కుమా ర్ దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యు లు డీఎస్పీ దంపతులను సత్కరించారు. ఉదయం ఉగ్గిరాల ఉదయ్ చంద్రరావు దంప తులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయం పరిసర ప్రాంతాలు రంగురంగుల విద్యుత్ దీపాలతో కనువిందు చేస్తోంది.

## వరద ముంపుకు గురైన పంటలను సందర్శించిన వ్యవసాయ కార్మిక సంఘం




**దుగ్గిరాల, మేజర్ న్యూస్:** దుగ్గిరాల మండలంలోని పె ద కొండూరు ,పీర్లపాలెం గ్రామాల్లో కృష్ణానది వరద ముంపుకు గురైన మినుము, పసుపు పంటలను మంగళవారం రైతు సంఘం ,వ్యవసాయ కార్మిక సంఘం ,కౌలు రైతు సంఘం సభ్యులు పంట లను పరిశీలించిన . వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు మాట్లాడుతూ . మినుము పంట కు 10, వేల రూపాయలు ,పసుపు. విత్తనంకు 40, వేల రూపాయలు ఖర్చు చేశారని ,వరద ముంపుకు కారణంగా పంట పూర్తిగా దెబ్బతిని పోయిందని చెప్పారు . ప్రభుత్వం పంటల నష్టాన్ని అంచనా వేసి వెంటనే నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో . కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి సంఘం జిల్లా అధ్యక్షులు జెట్టి బాలరాజు, రైతు సంఘం మండల కార్యదర్శి వై . బ్ర హ్మేశ్వర రావు ,బి. అమ్మి రెడ్డి, యాకోబు బుల్లబ్బాయి, సుబ్బారావు నాగిరెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

## మిర్చియార్డు డీసీఎంఎస్ కేంద్రాన్ని పరిశీలించిన చైర్మన్ హరిబాబు

**– రబీకి ప్రత్యేకంగా ఎరువులు**




**గుంటూరు రూరల్ మేజర్ న్యూస్ :** గుంటూరు జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ వడ్రాణం హరిబాబు నాయుడు గుంటూరు మిర్చియార్డు డీసీఎంఎస్ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ... ఈ ఖరీఫ్ సీజన్‌లో రైతులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా డీఏపీ, యూరియా, కాంప్లెక్స్ ఎరువులను మార్క్‌ఫెడ్, ఇఫ్కో, కోరమండల్ సంస్థల ద్వారా ఎన్డీఏ ప్రభుత్వం విస్తృతంగా కొనుగోలు చేసి, డీసీఎంఎస్ కేంద్రాలకు పంపిణీకి సమృద్ధిగా నిల్వలు అందజేసిందని తెలిపారు. సబ్సిడీ ధరలకే ఎరువులు రైతులకు అందుతున్నాయని స్పష్టం చేశారు. కొందరు రైతులు ఖరీఫ్ సీజన్లోనే ఎరువులు దొరకవు అనే అపోహతో రబీకి సైతం నిల్వ చేసుకుంటున్నట్లు తమ దృష్టికి వచ్చింది అన్నారు. రబీ కి ప్రభుత్వం ప్రత్యేకంగా ఎరువులు అందించనున్నట్లు సూచించారు. అలాగే Nano Urea మరియు Nano DAP వినియోగాన్ని తప్పనిసరిగా ప్రోత్సహించాలని కూడా సూచించారు. రైతులకు అండగా నిలవడంలో సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ బాబు, వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చన్నాయుడు, కేంద్ర మంత్రివర్యులు పెమ్మసాని చంద్రశేఖర్ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఎల్లప్పుడూ కృషి చేస్తోందని పేర్కొన్నారు. రైతులకు కూటమి ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని హరిబాబు స్పష్టం చేశారు.

## రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్‌గా టి.అశోక్ కుమార్



**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండలంలోని పేరకలపూడి గ్రామంనకు చెందిన ఎంపీటీసీ తాళ్ల అశోక్ కుమార్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్‌గా రాష్ట్ర ప్రభుత్వం నియమించినట్లు తెలిపారు .కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ పదవిని పొందిన అశోక్ కుమార్ ను మండలంలోని పలువురు అభినందించారు. డైరెక్టర్.గా నియమించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , డిప్యూటీ సీఎం కే .పవన్ కుమార్ ,ఐటి శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా పర్వతనేని రవి 25వ వర్ధంతి వేడుకలు




**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** దుగ్గిరాల గ్రామంలోని వి. నగర్‌లో మంగళవారం పర్వతనేని రవి 25వ వర్ధం తి వేడుకలను ఘనంగా నిర్వహించారు .రవి చిత్ర పటానికి పూల మాలలు లేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పర్వతనేని చంద్ర మోహన్, శాంత, డి.వెంకటరావు, రాజ్య లక్ష్మి ,రవి ,రమ, నీలిమ ,సాయి లక్ష్మి, మృత్యుంజయ రావు తదితరులు పాల్గొన్నారు చివరగా. అన్న సంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## వేమవరంలో సివిల్ రైట్స్ డే కార్యక్రమం




**మాచవరం, మేజర్ న్యూస్ :** మాచవరం మండలంలోని వేమవరం గ్రామంలో సోమవారం సాయంత్రం సివిల్ రైట్స్ డే కార్యక్రమం తహశీల్దార్ నాగమల్లేశ్వరావు నిర్వహించి, మాట్లాడుతూ దళితులు ఎడల ఎవరైనా వివక్షత చూపితే చట్టం ఊరుకోదని ఆయన అన్నారు. గ్రామంలో ఎస్.సి ల సమస్య లు ఉంటే తెలపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తిరుపతిరావు,మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఏసుపొంగు ఆనందరావు, కే. శివ ,నాగేశ్వరావు, వి. ఆర్. ఓ లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## దసరాకు జిలేబీ ఆఫర్... 100 కే కిలో జిలేబీ



**తెనాలి, మేజర్ న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ తెనాలి జిలేబికి తెలుగు రాష్ట్రాల్లో ప్రత్యేక గుర్తింపు ఉంది. ఏ ప్రాంతం నుంచి తెనాలి వచ్చిన జిలేబి తో తిరిగి వెళ్లాల్సిందే. ఇక్కడ నుండి ఇతర రాష్ట్రాలు, దేశాలలో ఉండే బంధువులకు తెనాలి నుండే జిలేబి పంపిస్తుంటారు. అంతటి ప్రాముఖ్యత కల జిలేబికి కూడా జిలేబి ప్రేమికులకు దసరా ఆఫర్ వచ్చేసింది. వాషింగ్ మిషన్లు రిఫ్రిజిరేటర్లు స్మార్ట్ టీవీలు మాదిరిగా జిలేబి కూడా 50 శాతం ఆఫర్ వచ్చేసింది. జిలేబి కొట్ల బజారుగా పేరుగాంచిన సత్యనారాయణ టాకీస్ రోడ్డులో ఉన్న సుజాత జిలేబి అండ్ స్వీట్ షాప్ వారు జిలేబి ఆఫర్ పెట్టేసారు. సాధారణంగా జిలేబి కేజీ రూ.200 ఉంటుంది. జిలేబి తయారీలో నల్ల బెల్లం జిలేబి, సాధారణ బెల్లం జిలేబి తయారు చేస్తుంటారు. కేవలం దసరా పండుగ రోజున కిలో 100 రూపాయలకే జిలేబి ఇచ్చేందుకు ఆఫర్ ప్రకటించారు. దసరా పండుగ రోజున మాత్రమే ఈ ఆఫర్ వర్తిస్తుందని వారు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నారు.

## శ్రీ దుర్గా దేవిగా, దర్శనమిచ్చిన శ్రీ మహంకాళి అమ్మవారు



**దుగ్గిరాల ,మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండల పరిధిలోని కంఠంరాజు కొండూరు గ్రామంలో శ్రీ మహంకాళి అమ్మవారు మంగళవారం భక్తులకు శ్రీ దుర్గా దేవి గారు దర్శనమైనారు . దసరా నవరాత్రుల సందర్భంగా శ్రీ మహంకాళి అమ్మవారిని ఆలయ పూజారులు శ్రీ దుర్గా దేవి గాఅలంకరణ చేయడంతో భక్తులకు శ్రీ దుర్గా దేవి గా దర్శనమైనారు. భక్తులు ప్రజలు శ్రీ దుర్గా దేవిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే బలం

**– అంబటి మురళీకృష్ణ**




**పెదకాకాని మేజర్ న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే బలమని కార్యకర్తల జోలికి ఎవరైనా వస్తే సహించేది లేదని పొన్నూరు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ పేర్కొన్నారు మంగళవారం మండల కేంద్రమైన పెద్దకాకానిలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ డిజిటల్ బుక్ పోస్టర్లను అంబటి మురళీకృష్ణ ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రథమ ప్రాధాన్యం పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలేనని అన్నారు పార్టీ కష్ట కాలంలో ఉన్న సమయంలో పార్టీకి అండగా నిలబడిన వారిని పార్టీ మర్చిపోదని వారి కష్టానికి తగ్గ ఫలితం భవిష్యత్తులో కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు పార్టీ అధికారంలో ఉన్న లేకున్నా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అంకితభావంతో పనిచేస్తున్నారని పొన్నూరు నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని పార్టీ క్యాడర్ను కాపాడుకోవడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన డిజిటల్ బుక్ సద్వినియోగం చేసుకొని ఆయా గ్రామాలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను సమస్యలను డిజిటల్ బుక్ లో నమోదు చేయించాలని కార్యకర్తలను కోరారు ప్రతి సమస్యను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సెంట్రల్ కార్యాలయం మానిటరింగ్ చేస్తుందని ఆయన తెలిపారు కార్యక్రమంలో మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జునరెడ్డి నాయకులు పడిపోయిన వేణు కుమార్ కృష్ణారెడ్డి కొండమడుగుల శ్రీనివాసరెడ్డి వెంకటేశ్వరరావు పటాన్ మస్తాన్ ఖాన్ మండల పరిధిలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈతకు వెళ్లి విద్యార్థి గల్లంతు

**యడ్లపాడు, మేజర్ న్యూస్ :** మండలంలోని కొండవీడు రిజర్వ్ ఫారెస్ట్ వెనుక చౌడవరం శివారులో ఉన్న క్వారీగుంతల్లో ఈతకు వెళ్లిన విద్యార్థుల బృందంలో విషాదం చోటుచేసుకుంది. తొమ్మిది మంది విద్యార్థులు ఈత కొట్టడానికి క్వారీగుంతల వద్దకు వెళ్లగా, వారిలో ఒక విద్యార్థి నీటిలో మునిగి గల్లంతయ్యాడు. మిగిలిన ఎనిమిది మంది విద్యార్థులు సురక్షితంగా బయటపడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, ఈరోజు మధ్యాహ్నం కొంతమంది విద్యార్థులు చోడవరంలోని లోతైన క్వారీగుంతల్లో ఈత కొట్టేందుకు వెళ్లారు. నీటి లోతు తెలియక ఒక విద్యార్థి ప్రమాదవశాత్తు మునిగిపోవడం జరిగింది. అతనిని కాపాడేందుకు మిగిలిన విద్యార్థులు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. వారు వెంటనే ఒడ్డుకు వచ్చి స్థానికులకు విషయం చెప్పారు. సమాచారం అందుకున్న గ్రామస్తులు మరియు పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. గల్లంతైన విద్యార్థి ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. లోతు ఎక్కువగా ఉండటం, నీరు బురదగా ఉండటం వల్ల గాలింపు కష్టంగా మారింది. గల్లంతైన విద్యార్థి కుటుంబ సభ్యులు, బంధువులు క్వారీగుంతల వద్దకు చేరుకుని కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.










## శ్రీవారి బ్రహ్మోత్సవాల

# దృశ్యమాలిక











## శ్రీవారి ఆలయంలో స్నపన తిరుమంజనం




## చంద్రప్రభ వాహనంపై శ్రీవారు







# దుర్గాదేవి అలంకరణలో వాసవి, భ్రమరాంబ అమ్మవార్లు



**మాచవరం, మేజర్ న్యూస్ :** దుర్గాదేవీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన బుగ్గ మల్లేశ్వర స్వామి దేవాలయంలోని భ్రమరాంబ అమ్మవారు ఆర్యవైశ్య కళ్యాణ మండపంలోని వాసవి అమ్మవారు. ఈ సందర్భంగా వాసవి అమ్మవారికి సప్తగిరి ట్రేడర్స్ కటకం సూర్యనారాయణ కుమారుడు కటకం నరేంద్ర దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అలాగే మండాది హరినాథ్ దంపతులు భ్రమరాంబ అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు కళ్యాణ మండపం కమిటీ ఉచిత ప్రసాదాలు అందజేశామని కళ్యాణ మండపం అధ్యక్షులు చిట్టిప్రోలు నరసింహారావు తెలిపారు.

# దుర్గా దేవి గా అమ్మవారు

**ప్రత్తిపాడు, మేజర్ న్యూస్ :** దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిదవ రోజు మంగళవారం అమ్మవారిని విశేషం గా అలంకరించారు. శ్రీ బాల త్రిపుర సుందరి దేవి సమేత శ్రీ సోమేశ్వరస్వామి దేవస్థానం (శివాలయం) లో శ్రీ అర్చకులు వడ్లమూడి చంద్రశేఖర శర్మ ఆధ్వర్యంలో అమ్మవారిని శ్రీ దుర్గా దేవి గా అలంకరించారు. అమ్మ వారికి విశేష పూజలు నిర్వహించారు. తదనంతరం పెదనందిపాడు భజన కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. వాసవి కన్యక పరమేశ్వరి దేవస్థానంలో అమ్మవారిని అర్చకులు బట్టుస్వామి పట్టాభి, రమణ లు అమ్మవారిని శ్రీ దుర్గా దేవిగా అలంకరించారు. అమ్మవారికి విశేష పూజలు చేశారు. భక్తులు అమ్మ వారిని దర్శించుకుని, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.






జనం కోసమే

నేటి దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత
శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని
ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా
మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియజేయాలని
ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియజేస్తున్నాం..

ఎన్.లక్ష్మీనారాయణ
రీజనల్ మేనేజర్
సెల్: 6301107116

పి.బాలు
బ్యూరో ఇంఛార్జ్
సెల్: 9440747307


# శ్రీదుర్గాదేవి అలంకారములో శ్రీ భ్రమరాంబదేవి అమ్మవారు



**పెదకాకాని మేజర్ న్యూస్:** పెదకాకాని శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానములో దసరా ఉత్సవాలలో భాగముగా మంగళవారము శ్రీ భ్రమరాంబదేవి అమ్మవారిని శ్రీదుర్గా దేవి అలంకారములో భక్తులు దర్శించుకున్నారు. దసరా ఉత్సవాలు ఆలయ స్థానాచార్యులు పొత్తూరి సాంబశివ రావు పర్యవేక్షణలో ఉదయం సుప్రభాతసేవ, హారతులు, విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచనములు, పంచగవ్యప్రాశన, మహన్యాసపూర్వక ఏకాథ రుద్రాభిషేకములు, నవావరణార్చనలు, సాయంత్రం శ్రీ భ్రమరాంబదేవి అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చనలు, పంచహారతులు, ఆలయ ప్రదక్షణ, తీర్థప్రసాదములు వినియోగము జరిగినట్లు ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు. యాగశాల నందు భక్తులు రుద్ర, చండీ హోమములు జరిపించుకున్నారు. దేవస్థానమునకు విచ్చేసిన భక్తులు అన్నప్రసాదము స్వీకరించినారు. ఉభయదాతలు ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రములలో భాగముగా మంగళవారము సాయంత్రం గం.5.30 నుండి భజనా కాలక్షేపము, కూచిపూడి నృత్యము, శ్రీ గయోపాఖ్యానం నాటకం నుండి యుద్ధం సీను, సత్యహరిశ్చంద్ర నాటకం నుండి కాటుసీను భక్తులను రంజింపజేసినవి. ఉత్సవాల 10వ రోజు బుధవారము శ్రీ భ్రమరాంబదేవి అమ్మవారు శ్రీ మహిషాసురమర్ధినిదేవి అలంకారములో భక్తులను అనుగ్రహిస్తారని ఆలయ ఉపకమీషనరు తెలిపారు.

శరన్నవరాత్రులలో శ్రీ భ్రమరాంబదేవి అమ్మవారు ప్రత్యేక అలంకారములతో భక్తులకు అనుగ్రహిస్తారని, ది.02.10.2025 గురువారము ఉదయం గం. 10.30 ని.ఎలకు పూర్ణాహుతి, సాయంత్రం గం. 4.30 లకు శమీపూజ జరిగిన అనంతరము శ్రీ స్వామి వారి అమ్మవార్ల గ్రామోత్సవము అత్యంత వైభవోపేతముగా మేళతాళములతో జరుగునని, శ్రీ భ్రమరాంబ అమ్మవారిని వివిధ అలంకారములతో ప్రతి నిత్యము భక్తులు దర్శించుకొని శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వారి అనుగ్రహమునకు పాత్రులు కాగలరని దేవస్థాన ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ భక్తులకు విజ్ఞప్తి చేసినారు.

## జి.ఎస్.టి తగ్గింపుతో

# సామాన్యులకు ఊరట : ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్





**గుంటూరు జిల్లా నేటి పత్రిక సూర్య బ్యూరో :** జి.ఎస్.టి తగ్గింపుతో సామాన్యులకు ఊరట లభించిందని శాసన సభ్యులు టి. శ్రావణ్ కుమార్ అన్నారు. సూపర్ జిఎస్టి – సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా తుళ్లూరులో స్థానిక మండల అధికారులు, జిఎస్టి అధికారులు మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు పాల్గొన్నారు. జి.ఎస్.టి తగ్గింపుతో అన్ని వర్గాలకు గొప్ప ఊరట లభించిందని చెప్పారు. ప్రతి కుటుంబానికి కనీసం 2 వేల నుండి పది వేల రూపాయల వరకు ప్రతి నెల ఆదా వుతుందన్నారు. నిత్యావసర వస్తువులు, ఆహారం, మందులు, విద్యా, స్టేషనరీ, బట్టలు, క్రీడా వస్తువులు, మహిళలు, పిల్లలు, రవాణా అంశాలకు సంబంధించి జిఎస్టి తగ్గింపు వల్ల ప్రయోజనం కలుగుతుందన్నారు. వ్యవసాయ, ఉద్యానవన, ఉపాధిహామీ కూలీలు, మత్స్యకారులు, ఆక్వా రైతులు, ట్రేడింగ్ ఎంస్ఎంఇలు, నేత, హస్త కళాకారులు, పేపరు – ప్యాకేజింగ్, సెలూన్లు, స్పా, యోగా కేంద్రాలు, జిమ్, టైక్స్ టైల్స్ రంగాల్లో పనిచేసే వారికి, మానవ వనరుల అభివృద్ధి, డిజిటల్ సాంకేతికకు సంబంధించిన విద్య, జీవితబీమా, ఆరోగ్య బీమా, ఎలక్ట్రానిక్స్, ఎంట్రప్రెన్యూర్ షిప్పు, ఇ–కామర్స్ అండ్ గిగ్ ఎకానమీ, కనస్ట్రక్షన్ మెటీరియల్, టూరిజం – హాస్పిటాలిటీ, టాన్సుపోర్టు, లాజిస్టిక్స్, బొమ్మలు, స్పోర్ట్సు గూడ్స్, రెన్యువల్ ఎనర్జీ, ఆటోమొబైల్, మాన్యూఫ్యాక్చరింగ్ రంగాల్లో జి.ఎస్.టి తగ్గుదల ఉందన్నారు. జి.ఎస్.టి తగ్గింపుతో సామాన్య కుటుంబాలకు అత్యంత ప్రయోజనం కలుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం 4 స్లాబ్ లుగా ఉన్న జి.ఎస్.టిని రెండు స్లాబ్ లుగా తగ్గించిందని చెప్పారు.





జి.ఎస్.టి తగ్గింపు వలన రాష్ట్ర ప్రభుత్వానికి ఎనిమిది వేల కోట్ల రూపాయలు ప్రతి ఏటా నష్టం వాటిల్లుతున్నప్పటికీ ప్రజల సంక్షేమం, అభివృద్ధి దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం దీన్ని బలపరుస్తుందన్నారు. చేనేత కళా రంగంలో ఉన్నవారికి ఇది అత్యంత ప్రయోజనకరంగా ఉందని వారికి కేవలం జీరో శాతంతో జి.ఎస్.టి ఉంటుందన్నారు. పుస్తకాలు, స్టేషనరీ, ఇన్సూరెన్స్, వ్యవసాయ పరికరాలు, ఆరోగ్య సంబంధిత సామాగ్రి, తదితర అనేక అశాలపై అతి తక్కువ జి.ఎస్.టి ఉందన్నారు. వాహనాలు ఎలక్ట్రానిక్ గూడ్స్ పైన ధరలు తగ్గడం జరిగిందని చెప్పారు. ప్రతి కుటుంబానికి నెలకు 2 వేల నుండి 10 వేల రూపాయల వరకు ఆదా అవుతుందన్నారు. దుకాణాలకు స్వయంగా వెళ్లి దుకాణదారులతో ముఖాముఖి మాట్లాడారు. జిఎస్టి తగ్గింపు వలన ప్రయోజనాలను అడిగి తెలుసుకున్నారు. దుకాణాలలో బోర్డులు ఏర్పాటు చేయాలని, ప్రభుత్వం చేసిన తగ్గింపును ప్రజలకు వివరించాలని కోరారు. కార్యక్రమంలో జి.ఎస్.టి అధికారులు, స్థానిక అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో శ్రీదేవి శరన్నవరాత్రులు



**వినుకొండ మేజర్ న్యూస్ :** పట్టణంలోని బోసు బొమ్మ సెంటర్ వద్ద గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి శరన్నవరాత్రుల సందర్భంగా 350 మంది మహిళా భక్తులచే కుంకుమార్చన నిర్వహించారు ఈరోజు ఆలయంలోని మూలవిరాట్ అయిన గర్భగుడిలో అమ్మవారికి ప్రకృతి సిద్ధమైన నెమలీకలు మరియు కలువ పూలతో శ్రీ సరస్వతి దేవిగా అలంకరించారు కళ్యాణ మండపం నందు ప్రత్యేక అలంకారం పూలతో శ్రీ సరస్వతి దేవిగా తీర్చిదిద్దారు మరియు మహిళా భక్తులు ఆలయ కమిటీ వారిచే ప్రత్యేక హోమాలు ప్రతిరోజు మహిళలచే కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు కమిటీ వారు మాట్లాడుతూ ఈనెల 22వ తారీకు నుండి వచ్చే నెల రెండో తారీకు వరకు నవరాత్రి ఉత్సవాల ఘనంగా నిర్వహించుటకు ఆలయ కమిటీ వారు నిర్ణయించారు అందులో భాగంగా ఈ ఉత్సవాలకు పట్టణ ప్రముఖులు రాజకీయ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొంటారని వారు తెలిపారు 10 రోజులు పాటు నిర్వహించే ఈ కార్యక్రమం నందు ప్రతిరోజు కుంకుమ పూజ చండీ హోమాలు పండగనాడు సెమీ పూజ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు అమ్మవారి ఊరేగింపుతో ఈ కార్యక్రమం లో ఆలయ అధ్యక్షులు జొన్నలగడ్డ బాబ్జి గౌరవ అధ్యక్షులు తాతా వెంకట సత్యనారాయణ ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ అమర్నాథ్ రెడ్డి నగేష్ బాబు కోశాధికారి పెండ్యాల సురేష్ కొల్లిపర వెంకట నాగేశ్వరరావు , సదావర్తి సంఘం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొని పూజ అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.